## జిల్లా ఆసుపత్రిలో 4.1 కిలోల ఆడ శిశువు జననం



సిబ్బందిని అభినందించిన సూపరింటెండెంట్ టి.ఉషారాణి




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
శుక్రవారం 11 జూలై 2025 పేజీలు : 10




# జడ్చర్లకు ఎమ్మెల్యే నువ్వా నేనా


జడ్చర్ల పాత బజారుకు రహదారి ఉందంటే నువ్వు లేదంటావు.. తనపై చేసిన ఆరోపణలను ముందు ఆదరణతో సహా నిరూపించు

జడ్చర్ల లో మొదట ఆంధ్ర కాంట్రాక్టర్లను తప్పించు.. ఒకరిపై ఒకరు వ్యక్తిగత విమర్శలు చేస్తున్న చరిత్ర జడ్చర్ల లో లేదు

జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పై మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఫైర్..

జడ్చర్ల నియోజకవర్గానికి ప్రస్తుతం ఎమ్మెల్యే నువ్వా..? నేనా..? జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా జడ్చర్ల పాత బజారుకు హెవీ వెహికల్ రహదారి ఉందని ఎంతటి ఏవి వెహికల్ అయినా వెళ్లి రావచ్చు అని తాను చెబుతుంటే స్థానిక ఎమ్మెల్యే మాత్రం పాత బజారు రహదారి లేదని చెబుతున్నారని ఒకవేళ రహదారి లేకున్నా తాను వచ్చేలా చూస్తానని ఎమ్మెల్యే చెప్పాల్సింది పోయి వారి మనోభాలతో ఆడుకుంటున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డిని ఉద్దేశించి మాజీ మంత్రి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి మండిపడ్డారు. ఆంధ్ర కాంట్రాక్టర్లకు నిధులు మంచినీళ్లు విద్యుత్ సౌకర్యం బంద్ చేస్తే బనకచర్ల ఆపమని ఆంధ్ర సీఎం కాళ్లు మొక్కుతారని చెబుతున్న ఎమ్మెల్యే మొదటగా జడ్చర్ల నియోజకవర్గంలో ఉన్న ఆంధ్ర నెల్లూరు జిల్లాకు చెందిన కాంట్రాక్టర్లను వారికి ఇచ్చిన కాంట్రాక్ట్ పనులను రద్దు చేయాలని ఆ పని నీ చేతిలోనే ఉందని ఎమ్మెల్యేకు సూచించారు. జడ్చర్ల ఎమ్మెల్యే తనపై చేసిన వ్యాఖ్యలపై జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గురువారం జడ్చర్ల పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గ చరిత్రలో ఒకరిపై ఒకరు వ్యక్తిగత విమర్శలు చేసుకున్న సందర్భాలు లేవని కానీ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాత్రం నిత్యం తనపై ఆరోపణలు చేస్తున్నారని ఆరోపణలు చేయడం కాదని, వాటిని నిరూపించి చూపించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు..

## బాధ్యతలు చేపట్టిన మెడికల్ సూపరింటెండెంట్ టి.ఉషారాణి



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ గా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పించి ఆసుపత్రులకు మెడికల్ సూపరింటెండెంట్లును నియమించి ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రి నుండి పదోన్నతిపై వచ్చిన చిన్న పిల్లల ప్రత్యేక వైద్యులు ప్రొఫెసర్ డాక్టర్. టి.ఉషారాణి గురువారం నాగర్ కర్నూల్ ప్రభుత్వ సాధారణ

## చైన్ సిస్టం వ్యాపారాల జోలికి వెళ్లవద్దు

ప్రజల సొమ్ము దోచుకోనేందుకు సైబర్ నేరగాళ్ళు రోజు,రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగాచేసుకోనేందుకు సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారు. మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు.గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయి,



# బాధ్యతలు చేపట్టిన మెడికల్ సూపరింటెండెంట్ టి.ఉషారాణి

**నాగర్ కర్నూల్ : జులై 10ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆస్పత్రి మెడికల్ సూపర్డెంట్ గా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పదోన్నతి కల్పించి ఆసుపత్రులకు మెడికల్ సూపరింటెండెంట్లును నియమించి ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రి నుండి పదోన్నతిపై వచ్చిన చిన్న పిల్లల ప్రత్యేక వైద్యులు ప్రొఫెసర్ డాక్టర్. టి.ఉషారాణి గురువారం నాగర్ కర్నూల్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి వైద్య పర్యవేక్షకులుగా విధులలో చేరారు. ప్రొఫెసర్ డాక్టర్ ఆర్. రఘు ఆమెకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్. రవిశంకర్ నాయక్, డాక్టర్ సూర్యనారాయణ, కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్(అడ్మిన్)సీ.జే. వసంత్ కుమార్, పరిపాలనాధికారి రామచంద్రయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.



# మెడికల్ కళాశాల ప్రారంభోత్సవ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే రాజేష్





**నాగర్ కర్నూల్ : జులై 10ప్రజా జ్యోతి** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మించిన మెడికల్ కళాశాల ప్రారంభహోత్సవం మరియు నూతనంగా నిర్మించే 550 పడకల ఆసుపత్రి శంకుస్థాపన స్థలాన్ని గురువారం ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పరిశీలించారు. నేడు మెడికల్ కళాశాలతో పాటు 550 పడకల ప్రభుత్వ ఆసుపత్రి శంకుస్థాపన కార్యక్రమాలలో వైద్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించనున్నారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి భవన నిర్మాణం, తరగతి గదులు, హాస్టల్ గదులు,ఇతర వసతులను పరిశీలించి అధికారులతో చర్చలు జరిపి విద్యార్థులకు అందించవలసిన సౌకర్యాలపై దృష్టిసారించాలన్నారు. అనంతరం నాగర్ కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామంలో 2 కోట్ల నిధులతో నూతనంగా నిర్మించేందుకు శంకుస్థాపనచేసే స్థలాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీకి చైర్మన్ రమణ రావు, మండల మాజీ ప్రెసిడెంట్ కోటయ్య, మాజీ ఉప సర్పంచ్ కర్ణాకర్ గారు, మాజీ కౌన్సిలర్స్,నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌కు కోడి పంచాయితీ

**నల్గోండ :** ఒక్కోసారి పోలీసుల మందుకు వింత కేసులు వస్తాయి. వీటికి కూడా కేసు పెడతారా అంటూ పోలీసులే ఆశ్చర్యపోతుంటారు. ఇప్పుడు నకిరేకల్ పోలీసుల ముందుకు అటువంటి కేసే వచ్చింది. రోజురోజుకు పెరుగుతున్న క్రైమ్ రేట్‌తో పోలీసులు సతమతమవుతున్నారు. ముఖ్యంగా దొంగతనాలు, దోపిడీలు, హత్యలు వంటి కేసులతో వాళ్లు బిజీ బిజీగా ఉంటారు. ఈ కేసుల పరిష్కారానికి పోలీసులు నానా తంటాలు పడుతుండగా.. నల్లగొండ జిల్లా పోలీసులకు ఓ వింత కేసు ఎదురైంది. ఈ కేసును ఎలా పరిష్కరించాలో అర్థం కాక ఖాకీలు తలలు పట్టుకుంటున్నారు. ఆ వింత కేసు ఏంటో తెలుసుకోవాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే.నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం గొల్లగూడెంకు చెందిన గంగమ్మ అనే వృద్ధురాలికి పెంపుడు కోడి ఉంది. ఆ కోడి ప్రతిరోజు ఆరు బయటకు వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి వస్తుంది. గంగమ్మ ఇంటి పక్కనే ఉన్న రాకేష్ ఇంట్లోని గడ్డివాము వద్ద గింజలు తినేది. అయితే తన గడ్డివాములో గంగమ్మ కోడి గింజలు తింటుందనే ఆగ్రహంతో రాకేష్ కర్రతో కొట్టడంతో కోడి కాళ్లు విరిగిపోయాయి. తన కోడి కాళ్లు విరగొట్టిన రాకేష్‌పై కేసు నమోదు చేయాలంటూ గంగమ్మ బోరున విలపిస్తూ నకిరేకల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇలాంటి గొడవలు సాధారణమే అంటూ కేసులు ఎందుకు..? కోడికి ఎంత రేటో చెప్పు.. రాకేశ్‌తో డబ్బులు ఇప్పిస్తామని పోలీసులు చెప్పారు.నా కళ్ళముందే నా కోడిని కర్రతో కొట్టి కాళ్లు విరగొట్టాడని.. నాకు డబ్బులు వద్దు ఏమి వద్దు రాకేష్‌కు శిక్ష పడాల్సిందేనంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. నా కోడికి జరిగినట్లు ఊళ్లో ఏ కోడికి జరగకూడదు అని గంగమ్మ పోలీసులతో వాగ్వాదానికి దిగింది. గంగమ్మకు సర్ది చెప్పేందుకు పోలీసులు ఎంత ప్రయత్నించినా వినలేదు.

## ప్రైవేట్ పంచాయితీ...

## ఎస్ ఐకి హైకోర్టు వార్నింగ్

**హైదరాబాద్ :** టీవీ యాంకర్ శిల్పా చక్రవర్తి తాజాగా తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. తన 32 ఎకరాల వ్యవసాయ భూమి విషయంలో ఒక ఎస్ఐ జోక్యం చేసుకుని.. తమను వేధిస్తున్నాడంటూ ఆమె కోర్టుకు విన్నవించారు. ఈ విషయంలో తమకు న్యాయం చేయాలంటూ శిల్పా చక్రవర్తి, ఆమె భర్త జడ కల్యాణ్ యాకయ్య తెలంగాణ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారించిన హైకోర్టు సదరు ఎస్ఐ తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. సివిల్ వివాదాల్లో పోలీసులు జోక్యం చేసుకోవడాన్ని కోర్టు ప్రశ్నించింది. దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా కోరింది. సదరు ఎస్ఐకి కోర్టు నోటీసులు జారీ చేసింది. ఆ వివరాలు.టీవీ యాంకర్ శిల్పా చక్రవర్తి, ఆమె భర్త.. నల్గొండ జిల్లా కుర్మేడ్ గ్రామంలో ఎనిమిది సంవత్సరాల క్రితం అనగా 2017లో కొనుగోలు చేసిన 32 ఎకరాల వ్యవసాయ భూమిని కొనుగోలు చేశారు. ఆ తర్వాత దీనిపై వివాదం తలెత్తింది. ఈక్రమంలో తాజాగా శిల్పా చక్రవర్తి ఈల్యాండ్ వివాదంలో పోలీసుల జోక్యాన్ని సవాలు చేస్తూ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ టి.వినోద్ కుమార్ విచారణ చేపట్టారు. విచారణ సందర్భంగా జస్టిస్ టి.వి. వినోద్ కుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.సివిల్ వివాదాల్లో పోలీసులు జోక్యం చేసుకోవడం సరికాదని జస్టిస్ వినోద్ కుమార్ సూచించారు. ఈ వివాదంలో ఎస్ఐ వ్యవహరించిన సెటిల్‌మెంట్ తీరును తప్పు పడుతూ.. నల్లగొండ జిల్లా చింతపల్లి ఎస్ఐ రామ్మూర్తితో పాటుగా.. హోం డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ, డీజీపీలతో పాటుగా.. వివాదం నెలకొన్న నల్గొండ జిల్లా ఎస్పీ, దేవరకొండ డీఎస్పీకి సైతం

## కల్తీ కల్లు సేవించి ఒకరు మృతి

**నాగర్ కర్నూల్ : జులై 10ప్రజా జ్యోతి** హైదరాబాదు కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివసిస్తున్న నాగర్ కర్నూల్ కు చెందిన వెంకటమ్మ (65)కల్తీకల్లు సేవించి అస్వస్థతకు గురి కావడంతో నాగర్కర్నూల్ జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతు మృతి చెందింది.కుమారుడు నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్.ఐ గోవర్ధన్ తెలిపారు.

## యువతి అదృశ్యం

**నాగర్ కర్నూల్ : జులై 10ప్రజా జ్యోతి** నాగర్ కర్నూలు జిల్లా బల్మూరు మండలంలోని పోలేపల్లి గ్రామానికి చెందిన యువతీ శిరిడి సాయి పారామెడికల్ కాలేజీలో సర్టిఫికెట్ల కొరకు నాగర్కర్నూల్ వచ్చి అదృశ్యమైందని పోలీస్ స్టేషన్ లో తండ్రి వెంకటయ్య ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోవర్ధన్ తెలిపారు.

## బాల కార్మికుడిని పనిలో పెట్టుకున్న యాజమాని పై కేసు నమోదు

**నాగర్ కర్నూల్ : జులై 10ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ దగ్గర ఒక టిఫిన్ సెంటర్లో బాల కార్మికుడిని పనిలో పెట్టున్నందుకు లేబర్ అధికారి యాదగిరి బాల కార్మికుడిని పోలీస్ స్టేషన్ కు తరలించారు. టిఫిన్ సెంటర్ యజమాని సుధాకర్ పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ గోవర్ధన్ తెలిపారు.

## జర్నలిస్ట్ సమస్యలు పరిష్కరించిన సురేందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించిన జర్నలిస్ట్ మిత్రులు



**మహబూబ్ నగర్ జూలై 10 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** జర్నలిస్ట్ సమస్యలు పరిష్కరించడంలో కీలక భూమిక వహించిన మారేపల్లి సురేందర్ రెడ్డిని గురువారం ఆయన కార్యాలయంలో కృతజ్ఞతాపూర్వకంగా జర్నలిస్టు మిత్రులు గజ మాలతో సత్కరించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య జనహృదయనేత, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు మారేపల్లి సురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. సురేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఆయన అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాలలు, శాలువాలను వేసి స్వీట్లు తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మరి కొంతమంది సురేందర్ రెడ్డి అభిమానులు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సురేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో పలువురు అభిమానులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గజమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ నాయకులు కూడా సురేందర్ రెడ్డి కి గజమాలవేసి శాలువాలతో సత్కరించి స్వీట్స్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులు ఐక్యమత్యంతో ఉండి ప్రజా సమస్యలపై ప్రజలను చైతన్యం జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు అహర్నిశలు కృషి చేస్తానన్నారు. జర్నలిస్టుల రిలే దీక్షల సందర్భంగా ఇచ్చిన హామీలను వందకు వందశాతం చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటిక అశోక్ కుమార్, రమాకాంత్ రెడ్డి, కటిక రవీందర్, సుందర్ చారి, బాల్ రాజ్, రాఘవేందర్, నిరంజన్, రవి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జి హెచ్ యం నాగేంద్రమ్మ కు ఘనంగా సన్మానం



దేవరకద్ర జూలై 10 ప్రజా జ్యోతి గురు పౌర్ణమిని పురస్కరించుకొని పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన దేవరకద్రలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల జి హెచ్ యం కె.నాగేంద్రమ్మ ను పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో గురువారంఘనంగా సత్కరించారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదవ తరగతికి చెందిన హన్సిక, అఖిల, వైష్ణవి లు మండల స్థాయిలో ప్రతిభను చాటిన నేపథ్యంలో పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో దేవరకద్ర లోని బాలికల ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆ పాఠశాల జి హెచ్ యం నాగేంద్రమ్మ సేవలను కొనియాడుతూ శాలువతో సత్కరించి జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా జి హెచ్ యం నాగేంద్రమ్మ మాట్లాడుతూ మంచి మార్కులు సాధించి పాఠశాలకు పేరు ప్రతిష్టలు తెచ్చిన విద్యార్థులను అభినందించారు. ఈ విద్యా సంవత్సరం పదవ ప్రతిభను చాటుతామని అన్నారు. విద్యాభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లయన్ అశ్విని చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అబ్దుల్ ఖాదర్, మండల శాఖ అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, వివిధ పాఠశాలల హెచ్ యం లు, ఉపాధ్యాయులు ఖాజా మైనోద్దీన్, టి.నాగేశ్వర్ రెడ్డి, శ్రీధర్, రవీ ద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# చైన్ సిస్టం వ్యాపారాల జోలికి వెళ్ళవద్దు

:జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్

**మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీములతో ప్రజలు అప్రమత్తంగా వుండాలి**



నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై10:ప్రజల సొమ్ము దోచుకునేందుకు సైబర్ నేరగాళ్ళు రోజు,రోజుకి కొత్త కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగాచేసుకోనేందుకు సైబర్ నేరగాళ్లు కొత్త పంథాలను ప్రయోగిస్తున్నారు. మోసపూరిత వాగ్దానాలు, ప్రకటనలతో మోసాలకు పాల్పడుతున్న మల్టీ లెవెల్ మార్కెటింగ్ స్కీముల పట్ల ప్రజలు అప్రమత్తంగా వుండాలని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ప్రజలకు ఒక ప్రకటనలో తెలిపారు.గొలుసుకట్టు వ్యాపారాలు చేస్తూ ప్రజలను మోసం చేసే మల్టిలెవెల్ వ్యాపారాలు పెరుగుతున్నాయి,మీ క్రింద ఎక్కువ మంది ఎజెంట్లను చేర్పించి తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు పొందండి అనే వాటిని నమ్మవద్దు అని ఎస్పీ అన్నారు. ఇలాంటి మల్టీలెవల్ వ్యాపారం చేస్తూ ప్రజల నుండి డబ్బులు సేకరించి ఆర్థికంగా మోసం చేస్తూ చైన్ సిస్టం మార్కెటింగ్ వ్యాపారాల ద్వారా ఆర్థికపరమైన మోసాలు జరుగుతున్నాయని ప్రజలు గుర్తించాలని కోరారు.ఎక్కువమంది ఏజెంట్లను చేర్పిస్తే రివార్డులు, పాయింట్లు లభిస్తాయని కేటుగాళ్లు ఆశ చూపుతారు.ఇలాంటి వారి మాయమాటలు నమ్మి అత్యాశకు పోతే భారీగా ఆర్థిక నష్టం జరుగుతుంది అన్నారు.సైబర్ మోసగాళ్ళు కొత్త పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారు.సైబర్ మోసాల పట్ల ప్రజల్లో అవగాహన పెరగడంతో సైబర్ మోసగాళ్లు మల్టీలెవెల్ మార్కెటింగ్ టెలిగ్రామ్, ఫేస్బుక్ లాంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రకటనలు చేసి అమాయకులను ఆకర్షించి మోసగించి ఆర్థిక నష్టాన్ని కలగజేస్తారు.మల్టీ లెవెల్ మార్కెటింగ్ ను చాలామంది విదేశాల్లో ఉండి ఒక రాకెట్ లా నడుపుతారు భారీ లాభాలు తోపాటు లగ్జరీ కార్లు, ఫారిన్ టూర్ల పేరిట తమ ముఠాలతో అమాయకులకు వలపన్నుతారని ఎలాంటి మాయ మాటలు నమ్మరాదు అని ఎస్పీ తెలిపారు.అతి తక్కువ కాలంలో అధిక లాభాలు వస్తాయని ఎవరైనా చెప్తే అది మోసమని గ్రహించాలి, లేదంటే ప్రజల్ని మాయలోకి దింపి డబ్బులు కొల్లగొడతారు, అత్యాశకు పోతే మోసపోవడం ఖాయం.గొలుసుకట్టు మార్కెటింగ్ లో ముందుగా చేరిన వారికి లాభాలు వస్తాయి ఆ తర్వాత చేరిన వారంతా తీవ్రంగా నష్టపోవాల్సిందే. ఇలాంటి నెట్వర్క్ లో ఎవరు చేరొద్దు ఆయా సంస్థల వెళ్ళవద్దు. సోషల్ మీడియాలో వచ్చే అబద్ధపు ప్రకటన పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలి, అనుమానాస్పద ప్రకటనలు, వెబ్ లింకులు, ఏపీకె ఫైల్స్ లాంటివి డౌన్లోడ్ చేయవద్దు. మోసపూరిత ప్రకటనలపై, ఆర్థిక మోసాలపై వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు ఫిర్యాదు చేయండి అని ఎస్పీ తెలిపారు.

# జిల్లా ఆసుపత్రిలో 4.1 కిలోల ఆడ శిశువు జననం

-సిబ్బందిని అభినందించిన సూపరింటెండెంట్ టి.ఉషారాణి



నాగర్ కర్నూల్ : జులై 10ప్రజా జ్యోతి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సాధారణ ఆసుపత్రిలో గురువారం మౌనిక అనే మహిళ పురిటి నొప్పులు రావడంతో వైద్య నిపుణులు, సంబంధిత నర్సింగ్ సిబ్బంది కాన్పు చేయగా ప్రసవంలో 4.1 కిలోల ఆడ శిశువు జన్మించింది. ప్రసవానంతరం తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. ఎలాంటి ఇబ్బంది లేకుండా సాధారణ ప్రసవంలో అధిక బరువుగల శిశువు జన్మించడంతో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్. ఉషారాణి గైనకాలజీ వైద్యులను, సిబ్బందిని అభినందించారు.ప్రభుత్వ సాధరణ ఆసుపత్రిలో ప్రతిరోజు 10 నుండి 15 ప్రసవాలు జరుగుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి శంకర్ నాయక్, స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ కవిత, డాక్టర్లు శిరీష, నికిత, దివ్య, ప్రవళిక, సిబ్బంది రేవతి, ప్రసన్న, సువేద, రేణుక, రాధ, సుప్రియ, ఉమా, శ్రావణి, అనసూయ, సంగీ పాల్గొన్నారు.

## తురక కాషా సంక్షేమ సంఘం నూతన కమిటీ ఏర్పాటు



గద్వాల జూలై 10 (ప్రజాజ్యోతి):ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ జుబేర్,రాష్ట్ర గౌరవ సలహాదారులు చోటే హుస్సేన్ మియా ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా నుతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.జిల్లా అధ్యక్షులు ఖాజావలి, ఉపాధ్యక్షులు రుఖ్మతుల్లా, ప్రధాన కార్యదర్శి సమీ ఉల్ల,సహాయ కార్యదర్శి రహమతుల్లా,జిల్లా ఇన్చార్జ్ షరీఫ్,గౌరవ అధ్యక్షులు ఎండి షబ్బీర్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.జిల్లా అధ్యక్షులు వలి మాట్లాడుతూ, తూర్కాశ అభివృద్ధికై తన వంతు కృషి చేస్తానని విద్యాపరంగా ఆర్థికపరంగా వెనుకబడి ఉన్నారని తూకాశకులాన్ని ప్రభుత్వం గుర్తించి సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందించాలని ఆయన కోరారు.

## జిల్లాకు ఉత్తమ సేవలందించిన అధికారి రమేష్ బాబుకు ఘనంగా వీడ్కోలు సన్మానం



గద్వాల జూలై10(ప్రజా జ్యోతి ప్రతినిధి):జిల్లాకు ఉత్తమ సేవలందించిన అధికారి రమేష్ బాబు అని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అభినందించారు.గురువారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా బీసీ,ఎస్సీ,మైనారిటీ సంక్షేమ అధికారి మరియు ఎన్నికల స్వీప్ నోడల్ అధికారిగా విశేష సేవలందించిన ఈ.డి.ఎస్సీ రమేష్ బాబు హైదరాబాద్కు బదిలీ అయిన నేపథ్యంలో, ఘనంగా వీడ్కోలు సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రమేష్ బాబు అత్యంత నిబద్ధతతో, క్రమశిక్షణతో, సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ, బీసీ, ఎస్సీ, మైనారిటీ సంక్షేమ పథకాలను ప్రజల వరకు విజయవంతంగా చేరవేయడంలో కీలక పాత్ర పోషించారని ప్రశంసించారు. ఎన్నికల సమయంలో స్వీప్ నోడల్ అధికారిగా తనదైన శైలిలో ప్రచార కార్యక్రమాలు చేపట్టి, ఓటర్లలో చైతన్యం కలిగించి, ఓటింగ్ శాతం పెరగడానికి అందించిన కృషి ప్రశంసనీయమని తెలిపారు.ఆయన అనుభవం, పాలనాపరమైన నైపుణ్యం జిల్లాకు ఎంతో మేలు చేసినట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన చేపట్టే బాధ్యతల్లో విజయం కలగాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు, డీపీఓ నాగేంద్రం, ఎస్సీ సంక్షేమ అధికారి నిశిత, ఎల్.డి.యం శ్రీనివాస రావు, పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వార్డెన్స్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి జులై10:**నవంబర్ నెల వరకు జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద( నూతన కలెక్టరేట్ బంగ్లా వెనక) రూ.5 కోట్ల వ్యయంతో కొనసాగుతున్న జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.నిర్మాణ పనులు గడువులోపు పూర్తి కావాలంటే ఇంకా వేగంగా చేపట్టాలన్నారు.పిల్లర్ల దశలోనే పనులు ఉంటే ఎలాగని గుత్తేదారుని ప్రశ్నించారు. నిర్మాణ పనులను వారానికోసారి పర్యవేక్షించాలని డి ఆర్ డి ఓ మెగులప్ప, పంచాయతీరాజ్ ఈ ఈ హిర్యా నాయక్ కు ఆమె సూచించారు. అధికారులు దగ్గరుండి గుత్తేదారు పనులు త్వరిత గతిన చేసేలా చూడాలన్నారు. మహిళా సమాఖ్య భవన పనులతో పాటు వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రం పక్కన కొనసాగుతున్న హ్యాండ్లూమ్ భవన నిర్మాణ పనులను నెల రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ గుత్తేదారున్ని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పీఆర్ డీఈ విలోక్, ఏ ఈ లు పాల్గొన్నారు.

# ఈ నెల 12 న,హజరత్ ఖాజా సయ్యద్ అసహద్ హుసేన్ ఉర్సు



**నాగర్ కర్నూల్ : జులై 10ప్రజా జ్యోతి** హైదరాబాద్ బోయిగూడా కమాన్ లోని హజ్రత్ ఖాజా సయ్యద్ షా అసహద్ హుస్సేన్ మదని సుల్తానీ వ మిర్జాయి చిస్తీ (దూలెలేపాష) ఉర్సు ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని భక్త బృందం ఒక ప్రకటనలో తెలిపారు.ఉర్సు ఉత్సవాలు హజ్రత్ సయ్యద్ సుల్తాన్ అలీషా బుఖారీ దర్గా సజ్జాద ముతవల్లి సయ్యద్ షా నిజాముద్దీన్ హోరుని సుల్తాని పర్యవేక్షణలో జరుగుతాయని, ఈనెల 12 న,(శనివారం) సాయంత్రం ఆఘాపురలోని ఆస్థానం నుంచి గందోత్సవం బయలుదేరి రాత్రి 11 గంటలకు భోయిగూడ కమాన్ లోని దర్గాకు చేరుకొని సందల్,గిలాఫ్ ముబారక్ లతో ప్రత్యేక ఫాతేహాలు ప్రార్థనలతో కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు.ఈనెల 13వ,తేదీన (ఆదివారం) ఆధ్యాత్మిక దివ్యజ్ఞాన ఖవ్వాలి కార్యక్రమం,14వ, తేదీన ఉదయం 9:00 గంటలకు దివ్య ఖురాన్ పఠనం అనంతరం ఖతం ఖురాన్,ఖవ్వాలి ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఉంటాయని,15వ తేదీ ధూలే పాషా గారి తండ్రి సిద్ధిక్ హుస్సేన్ హోరుని ఉర్సు ఉత్సవం పీలం చెరువు ఆరే మైసమ్మ సమీపంలో సాయంత్రం జరుగుతుందని, కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

# షి టీమ్ పోలీస్ సురక్ష కళాబృందం సభ్యులతో సమీక్ష సమావేశం

బాల్య వివాహాలపై పోలీస్ శాఖ నిరంతరం పర్యవేక్షణలో ఉండాలి

ప్రతి పోలీస్ సిబ్బంది బాధ్యతాయుతంగా పని చేయాలి

జిల్లా ఎస్పీ డి.జానకి.




**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 10:** ప్రతి పోలీస్ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని బాల్య వివాహాలపై నిరంతరం పర్యవేక్షణలో ఉండాలని జిల్లా ఎస్పీ డి. జానకి అన్నారు. షి టీమ్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం పోలీస్ సురక్ష కళాబృందం సభ్యులతో జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గురువారం నాడు ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సమాజంలో మహిళల భద్రత బాలల రక్షణ మానవ అక్రమ రవాణా నివారణ అనేవి పోలీస్ శాఖకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలని అన్నారు.షి టీమ్ మహిళల రక్షణలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. వీటి ప్రాభవాన్ని ఇంకా పెంచేలా చర్యలు తీసుకోవాలి. అలాగే బాలికల అక్రమ రవాణా బాల్యవివాహాల నిరోధంపై నిరంతర కృషి అవసరమన్నారు పోలీస్ సురక్ష కళాబృందం గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలలో చైతన్యవంతం తీసుకురావాలని చట్టాలపై అవగాహన పెంచాలన్నారు.అదే విధంగా ప్రతి పోలీస్ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేసి బాధితులకు న్యాయం అందించే దిశగా పనిచేయాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉమెన్ పిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు షి టీమ్ పోలీస్ సురక్ష కళాబృందం టీమ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ కమిషనర్ ను సన్మానించిన మాజీ ఎంపీటీసీ..



**దేవరకద్ర జులై 10 ప్రజా జ్యోతి** దేవరకద్ర మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబును మాజీ ఎంపిటిసి డాక్టరేట్ అవార్డు పొందిన వెంకట రాములు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం తాము అన్ని విధాలుగా అధికారులకు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా అధికారి సీత నాయక్ ని కూడా శాలువా తో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బాలరాజు చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు..



**దేవరకద్ర జులై 10 ప్రజా జ్యోతి** దేవరకద్ర మండల కేంద్రంలో గురుపౌర్ణమి వేడుకలను భక్తులు గురువారము ఘనంగా జరుపుకున్నారు. స్థానిక ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న శిరిడి సాయిబాబాకు ఆలయ అర్చకుడు సంజీవచారి ఆధ్వర్యంలో పంచామృత అభిషేకము అలాగే అష్టోత్తర శతనామావళి చదివారు. తదుపరి బాబాను పట్టు వస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు. భక్తులు కూడా ప్రత్యేకంగా బాబాకు పూజలు చేశారు. అదేవిధంగా బండరుపల్లి ఆలయ ప్రాంగణంలో ఉన్న దత్తాత్రేయ స్వామికి భక్తులు ప్రత్యేకంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. అక్కడ ఉన్న అర్చకులు స్వామివారికి అభిషేకాలు నిర్వహించి పట్టువస్త్రాలతో పూలతో అలంకరణ చేశారు.తదుపరి భక్తులు హెూమాలునిర్వహించారు. భక్తుల సందడితో ఆలయం అంత కిటకిటలాడింది. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

## మాజీ ఎమ్మెల్యే సహకారంతో ఐమాక్స్ లైట్ వల్లూరు గ్రామానికి



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) జులై 10:** అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం వల్లూరు గ్రామంలో ఉమ్మడి నల్గొండ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్ ఏ,సంపత్ కుమార్ సహకారంతో అంబేద్కర్ విగ్రహం చర్చి ఆవరణంలో ఐమాక్స్ లైటు వల్లూరు గ్రామనికి మంజూరు చేసిన అనంతరం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఐమాక్స్ లైట్ ను ఓపెన్ చేయడం జరిగింది. గ్రామప్రజలు మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు రవి రెడ్డి, శీను, జమ్మన్న, మునిస్వామి, గోవిందు, ప్రభాకర్, విజయభాస్కర్, దాదన్న, హనుమన్న, రాజు, స్వాములు, సవరన్న, చిన్న, మార్కు, హుస్సేన్, గోపాల్, నాగన్న, తదితరులు పాల్గొన్నారు.

# వెనుకబడిన విద్యార్థులకు ఏఐ బోధన ఎంతో ఉపయోగం

**ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్ .**

**మహమ్మదాబాద్ ప్రాథమిక పాఠశాల 2 లో కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం**

**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) జూన్ 10:** మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్. ప్రభుత్వస్కూళ్లలో చదివే విద్యార్థుల సంఖ్య పెంచేందుకు అలాగే చదువులో వెనుకబడిన స్టూడెంట్ లకు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని స్టడీ అందించేందుకుఏఐ బోధన ఎంతోఉపయోగపడుతుందని ఏ ఎం ఓ దుంకుడు శ్రీనివాస్ అన్నారు. గురువారం మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల నెంబర్ 2 లో కంప్యూటర్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నప్పటినుండి విద్యార్థులకు కంప్యూటర్ అవగాహనతో పాటు వెనకబడిన వారికి ఏఐ ద్వారాపాఠాలు బోధించడం ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. విడతలవారీగా 50 మంది విద్యార్థుల కంటే ఎక్కువ విద్యార్థులు ఉన్న పాఠశాలల్లో కంప్యూటర్



ల్యాబ్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం ఎంఈఓ రాజు నాయక్ తో కలిసి విద్యార్థులకు నోట్ బుక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం దస్తయ్య.ఉపాధ్యాయులు అన్నపూర్ణ.జ్యోతి. దీపిక.గీత.సీఆర్పీలు.అంగన్వాడి టీచర్ అరుణ. తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్లకు ఎమ్మెల్యే నువ్వా నేనా





**జడ్చర్ల పాత బజారుకు రహదారి ఉందంటే నువ్వు లేదంటావు**

**-తనపై చేసిన ఆరోపణలను ముందు ఆధరణతో సహా నిరూపించు**

**-జడ్చర్ల లో మొదట ఆంధ్ర కాంట్రాక్టర్లను తప్పించు**

**-ఒకరిపై ఒకరు వ్యక్తిగత విమర్శలు చేస్తున్న చరిత్ర జడ్చర్ల లో లేదు**

**-జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి పై మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఫైర్..**

**జడ్చర్ల : జూలై 10 (ప్రజా జ్యోతి)** జడ్చర్ల నియోజకవర్గానికి ప్రస్తుతం ఎమ్మెల్యే నువ్వా..? నేనా..? జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా జడ్చర్ల పాత బజారుకు హెవీ వెహికల్ రహదారి ఉందని ఎంతటి ఏవి వెహికల్ అయినా వెళ్లి రావచ్చు అని తాను చెబుతుంటే స్థానిక ఎమ్మెల్యే మాత్రం పాత బజారు రహదారి లేదని చెబుతున్నారని ఒకవేళ రహదారి లేకున్నా తాను వచ్చేలా చూస్తానని ఎమ్మెల్యే చెప్పాల్సింది పోయి వారి మనోభావాలతో ఆడుకుంటున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డిని ఉద్దేశించి మాజీ మంత్రి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మారెడ్డి మండిపడ్డారు. ఆంధ్ర కాంట్రాక్టర్లకు నిధులు మంచినీళ్ల విద్యుత్ సౌకర్యం బంద్ చేస్తే బనకచర్ల ఆపమని ఆంధ్ర సీఎం కాళ్లు మొక్కుతారని చెబుతున్న ఎమ్మెల్యే మొదటగా జడ్చర్ల నియోజకవర్గంలో ఉన్న ఆంధ్ర నెల్లూరు జిల్లాకు చెందిన కాంట్రాక్టర్లను వారికి ఇచ్చిన కాంట్రాక్ట్ పనులను రద్దు చేయాలని ఆ పని నీ చేతిలోనే ఉందని ఎమ్మెల్యేకు సూచించారు. జడ్చర్ల ఎమ్మెల్యే తనపై చేసిన వ్యాఖ్యలపై జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గురువారం జడ్చర్ల పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ జడ్చర్ల నియోజకవర్గ చరిత్రలో ఒకరిపై ఒకరు వ్యక్తిగత విమర్శలు చేసుకున్న సందర్భాలు లేవని కానీ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాత్రం నిత్యం తనపై ఆరోపణలు చేస్తున్నారని ఆరోపణలు చేయడం కాదని, వాటిని నిరూపించి చూపించాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు.. జడ్చర్ల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చేసిన ఆరోపణలపై మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తమపై వ్యక్తిగతంగా పదేపదే విమర్శలు చేస్తున్నారని నియోజకవర్గ చరిత్రలో నాయకులెవరు ఇప్పటివరకు ఒకరిపై మరొకరు వ్యక్తిగత విమర్శలు చేసుకున్న సందర్భాలు లేవని జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో తన సోదరి పేరిట రెండు ఎకరాల భూమి ఉందని భూమి ఉంటే ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆధారాలతో నిరూపించాలని మరోవైపు పోలేపల్లి పారిశ్రామిక వాడలో గత ప్రభుత్వ హయాంలో తమ అకౌంట్లోకి కంపెనీల నుండి డబ్బులు వచ్చాయని ఆరోపించారని వాటిని కూడా ఆధారాలతో నిరూపించాలని ఆయన సవాల్ విసిరారు. తమ హయాంలో పట్టణ కేంద్రంలోని సిగ్నల్ గడ్డ ప్రాంతంలో తమ పార్టీకి చెందిన నాయకులు ప్రధాన రహదారిని ఆక్రమించి ఇళ్ల నిర్మాణం చేపట్టారని ఎమ్మెల్యే విమర్శించడం సరికాదని తానే స్వయంగా టేపు పట్టి కొలతలు కొలుస్తూ జాతీయ రహదారికి 50 ఫీట్లకు పైగా దూరంలో రహదారి పక్కన ఇళ్ల నిర్మాణం తమ నాయకులు చేపట్టారని ఆయన అన్నారు. ఒకవేళ ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఏ స్వయంగా వచ్చి కొలిచినా తాను కూడా అదే రోజు వచ్చి రహదారి కొలతలు తీయడానికి సిద్ధమని ఆయన సవాల్ విసిరారు. నిత్యం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తనపై అనవసర ఆరోపణలు చేయడం తగదని మండిపడ్డారు.

## నేడు నాగర్ కర్నూల్ జిల్లాలో మంత్రి దామోదర రాజానర్సింహ పర్యటన




**నాగర్ కర్నూల్ : జులై 10 ప్రజా జ్యోతి** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మరియు పాలమూరు జిల్లా ఇంచార్జి మంత్రి దామోదర రాజనరసింహ నేడు నాగర్ కర్నూల్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటున్నట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం సిబ్బంది గురువారం ఓ ప్రకటన లో తెలిపారు.మధ్యాహ్నం 03:00 గంటలకు నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి తో కలిసి మెడికల్ కళాశాలను ప్రారంభోత్సవం చేసి 550 పడకల నూతన ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. 04:00 గంటలకు నాగర్ కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామంలో 2 కోట్ల రూపాయలతో నూతనంగా మంజూరు అయిన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,పార్లమెంట్ సభ్యులు మల్లు రవి,ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి,జిల్లా ఎమ్మెల్యేలు,వివిధ హోదాలలో ఉన్న ఛైర్మన్ లు, పాల్గొంటారని,తాడూర్ మండల కేంద్రంలో మంత్రి కి స్వాగతం పలికి ర్యాలీగా బయలుదేరి మెడికల్ కళాశాల చేరుకుంటారని అందుబాటులో ఉన్న ప్రతి ఒక్కరు ఇట్టి ర్యాలీలో పాల్గొనాల్సిందిగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి కోరారు.

## సత్య సాయి మందిరంలో గురు పూర్ణిమ వేడుకలు

**-భక్తులచే సామూహిక అభిషేకాలు**



**నాగర్ కర్నూల్ : జులై 10ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కేసరి సముద్రం సమీపంలో గల భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మందిరంలో గురు పౌర్ణమిని పురస్కరించుకొని గురువారం భక్తులచే సామూహిక అభిషేకాలు, అర్చనలు, గురుపౌర్ణిమ వేడుకలు వైభవంగా నిర్వహించినట్లు ఆలయ అర్చకులు వావిలాల రాజశేఖర్ శర్మ తెలిపారు. జన్మ రిత్యా గోచార రీత్యా గురువు బలంగా ఉన్నప్పుడే నిత్యజీవనం సవ్యంగా సాగుతుందన్నారు. సాయి మందిరంలో తెల్లవారుజామున షిర్డీ సాయినాథునికి ప్రత్యేక పంచామృత అభిషేకాలు,బస్మాభిషేకం, పూలు, ప్రత్యేక ద్రవ్యాలతో అభిషేకాలు చేసినట్లు ఆయన తెలిపారు. సాయి మందిరంలో తెల్లవారుజాము నుండి రాత్రి వరకు విడుతలవారీగా భక్తుల సందర్శన జరిగిందని, ప్రదోశకాలంలో ప్రత్యేక భజనలు, అనంతరం భక్తులకు వేదఆశీర్వచనం, తీర్థప్రసాదాలు వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్, ఎలిమే ఈశ్వరయ్య , సువర్ణ, శారద, బాలకృష్ణ, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.